# స్వచ్ఛ పాఠశాల అవార్డు

**రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే:** రాజమహేంద్రవరం దానవాయిపేట నగరపాలకసంస్థ పాఠశాల రాష్ట్ర స్థాయి స్వచ్ఛ పాఠశాల పురస్కారాన్ని అందుకుంది. ఈ మేరకు గాంధీ జయంతి రోజున తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పురపాలక శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నేలపూడి రాజాప్రశాంత్ జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.



ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయుడు రాజాప్రశాంత్

## కైలాస భూమికి పురస్కారం

**దానవాయిపేట:** రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ అవార్డును రాజమహేంద్రవరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు శ్మశాన వాటికలకు లభించినట్లు ఆ క్లబ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పట్టపగల వెంకట్రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు. క్లబ్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా చక్కగా నిర్వహిస్తున్నందుకు ది బెస్ట్ బరియల్ గ్రౌండ్ ఇన్ స్టేట్ అవార్డు తమకు లభించిందన్నారు.